సత్యకేశవరావు, సబ్నివీసు

ఖిలాఫతుచరిత్ర

పిఠాపురము, 1925

Record no. 183

Satyakēśavarāvu, Sabnivīsu

Khilāphatucaritra

Piṭhāpuramu, 1925

Record no. 183

Bibliographic Record Target

సత్యకేశవరావు, సబ్నివీసు.

ఖిలాఫతుచరిత్ర / సబ్నివీసు సత్యకేశవరావు రచింపఁబడినది.- 1. కూర్పు.-
పిఠాపురము :
ఇస్లామియా ముద్రాక్షరశాల, 1925.

(5), 31 p. ;18 cm.

Record no. 183

Satyakēśavarāvu, Sabnivīsu.

Khilāphatucaritra / Sabnivīsu Satyakēśavarāvu racimpam̐baḍinadi.- 1. kūrpu.- Piṭhāpuramu : Islāmiyā Mudrākṣaraśāla, 1925.

(5), 31 p. ;18 cm.

Record no. 183

ఓం.

శ్రీ రామచంద్రాయనమః.

ఖిలాఫతు చరిత్ర



ఇది

విశాఖపట్టణ నివాసి

సబ్నివీసు సత్యకేశవరావుచే

రచింపఁ బడినది.

మొదటి కూర్పు. 1000 ప్రతులు.

పిఠాపురమునందలి

ఇస్లామియా ముద్రాక్షరశాలయందు ముద్రితమై

ప్రచురింపఁబడియె.

1925.

Registered] వెల రు 0-6-0. [*Copy-Right.*

పీఠిక



"ఖిలాఫత్ చరిత్ర" మను ముద్దులమూటఁగట్టు సొగసైన శైలిని నామిత్రులు విశాఖపట్టణ వాస్తవ్యులు శ్రీయుత సబ్నివీసు సత్యకేశవరావు పంతులుగారు రచించి యిందాంధ్రులకే గాక మహమ్మదీయులకు సైతము నెఱుంగరాని యనేక చారిత్రక రహస్యముల వెల్లడించి మహోపకారముఁ గావించినారు. వీరు ఈచరిత సేకరించుటకుఁ బెక్కు ఆంగ్ల తదితరగ్రంథములు శోధించియుండవలయును. వీరు ఆంగ్లమునందు మంచి పాండిత్యముఁ గలవారు. కావ్యరచనముకంటె చరిత్రరచనము మిక్కిలి కష్టము. కావ్యములు రస సంకలితమైన భావములు పొదిగి భూనభోంతరాళములు తేజస్సుతోడనో చక్కెరతోడనో నింపవచ్చునుగాని చరిత్రలట్టివిగావు. చిత్రలేఖకుఁడు మోహినీ విగ్రహము వ్రాయుచు తనకు విలాసములున్నవని దానికతిశయించునెడ లది యెట్టి దురర్థమునకు తావొసంగునో అట్లే చరితములున్నవి యని పెట్టక తన స్వకపోల కల్పిత మలీమసము లేమాత్ర మాపాదించినను నది దురర్థ ప్రతిపాదకములై పాక్షికములై నింద్యమై కాలముచే తిరోధానమై నశించిపోవును. కావున చారిత్రకుఁడు గొప్పమహనీయ

గుణగరిష్ఠుఁడు కావలెనన్నది మిథ్యగాదు. ఒకజా వారు రెండవ జాతి చరిత్రవ్రాయుట దుర్ఘటము. జ[illegible]ధ్య తెర యున్నది. ఆతెర కాచనిర్మితము. అది [illegible]ము. ఎఱ్ఱగనో పచ్చగనో లేక యేదో రంగుననుం[illegible]ని ప్రతిపాదింప సేయుచుండును. తెరదాఁటి వెళ్లినవారికి గాని నిజరూపము గోచరముకాదు.

అట్టివారిలో ఈ సత్యకేశవరావుగారు ఒకరు. వీరు దో[illegible]షితమైన మార్గముల పొంతఁబోక స్వచ్ఛమైన ప్రేమ భా[illegible]మైన దృష్టితో సిఖిలాఫతు మహోదంత మామూలాగ్ర [illegible] సంగ్రహించివ్రాసి తెలుఁగువారికి మహమ్మదీయులకుఁగా [illegible]పెట్టినారనుటలో నతిశయోక్తి లేదు వీరికి భగవంతుఁడు దీ[illegible]ర్ఘాయురారోగ్యము లిచ్చుగాత.

తే. గీ. ఇంపుసొంపార రసమును ♦ నింపినింపి
వర ఖిలాఫతు చరితను ♦ వ్రాసినావు
సత్యకేశవరాయ శ్రీ ♦ సబ్నివీసు
కులవిభూషణ సౌజన్య ♦ గుణధురీణ.

[illegible] చదివితి పొత్తమంతయును ♦ సారవచోరచనాకలాప సం
[illegible]పదలు రసపరిపూర్ణమయి ♦ భావపరంపర లుప్పతిల్లఁగా
[illegible]ముదమొదవెన్ ఖిలాఫతు ప్ర ♦ పుణ్యచరిత్రముదీననెల్లవా
డెలిసికోఁగలారు నిశి ♦ రోదసి దీపికఁజూపుకైవడిన్.

సీ. పెరవారలెఱుఁగని ♦ పెక్కు సంగతులిందు
వివరింపఁబడె దేశ ♦ విషయములను
చారిత్రములును నా ♦ చారంబులును పూర్వ
పద్ధతులెన్నెని ♦ వ్రాయఁబడియె
ఇసుకలో బంగార ♦ మేఱితీసినరీతి
ఋజుమార్గములు వివ ♦ రించి యాది
నుండి నేటికి మహో ♦ ఖండమండితమై ప్ర
దీపించెడు మహమ్మ ♦ దీయదివ్య
పౌరుషఖ్యాతి వర ఖిలా ♦ ఫతుమహత్వ
మాంధ్రలోకాన చాటి స ♦ ద్యశముగాంచి
పుణ్యమార్జించినావు ప్ర ♦ పుణ్యచరిత
సత్యకేశవరాయ స ♦ జ్జనవిధేయ.

ఇట్లు
ఉమర్ అలీషా



తొలిపలుకు.

మహమ్మదీయ మతకర్తయగు మొహమ్మదు వారిఁగూర్చియు ఆయనయొక్క ప్రతినిధులగు ఖలీఫాల గుఱించియు హైందవులు ప్రస్తుత పరిస్థితులలోఁ దెలిసికొనుట మిక్కిలి యగత్యమని నమ్ముచు సంక్షేపముగ చరిత్రను వ్రాసి యు[illegible]చితిని. ఈపొత్తమునందు మొదటిప్రకరణములో మొహమ్మదువారిఁ గూర్చియు, రెండవభాగమునందు, ఖలీఫాల గుఱించియు మూఁడవ ప్రకరణమునందు ౧౯[illegible] వ సంవత్సరమునఁ ప్రారంభమైన హైందూమహమ్మదీయ సంగ్రహము[illegible] ఇస్లాము మత స్థితిగుఱించి ను సంగ్రహముగ వ్రాసితిని. ఈపుస్తకమునకు జనాబ్ సయ్యద్ మహమ్మద్‌గారిచే రచింపఁబడిన "ఖిలాఫత్ ఆండ్ ఇంగ్లండ్" సర్ డబ్ల్యు. ఎమ్. మ్యూరు ప్రకటించిన మొహమ్మద్‌వారి జీవితము ౧౯౨౧, ౧౯౨౨—౨౩ సంవత్సరముల తాలూకు ఇండియన్ ఏన్యుఅల్ రిజిస్టరు, మున్నగు గ్రంథములను బ్రమాణములుగఁ గొనినాఁడను.

ఇందుఁ దగిన గ్రంథములు దొరకమిచే ముస్లిముల, లాసేను సమావేశములఁ గూర్చి వ్రాయుటకు సాగినది కాదు. ఈ విషయముల గుఱించి తజ్ఞులెఱింగించిన మిగులఁ గృతజ్ఞుఁడ నగుదును.

ఇందు మొహమ్మద్ "వారు" అను ప్రయోగము గౌరవార్థమని యెఱుంగవలయును.

ఈపొత్తమును వ్రాయుటలో నాకుఁ దోడ్పడిన మ॥ రా॥ రా॥ మొసలికంటి సంజీవరావు గారికిని ఇందలి విషయములను మహమ్మదీయ మతసంప్రదాయాను సారముగఁ బరిష్కరించి దీనికిఁ బీఠికను వ్రాసియిచ్చిన జనాబ్ ఉమర్ అలీ షా క. గారికిని నేను కృతజ్ఞతాపూర్వకమగు వందనములనర్పించుచున్నాఁడను.

ఈపుస్తకమందనేక దోషములుండవచ్చును. మఱి నచ్చులోఁ బ్రమాదవశమునందందు న, స, ష, వ, బ లు ఒలు పొరపడి యుండవచ్చును. కోవిదులు మన్నింపఁ బ్రార్థితులు.

ఇట్లు

బుధవిధేయుఁడు

సబ్నివీసు సత్యకేశవరావు.

ఓం

శ్రీ రామచంద్రాయనమః.

ఖిలాఫతు చరిత్ర.

మొదటి ప్రకరణము.

—: మొహమ్మద్ ప్రవక్త :—

లోకమునందున్న ద్వీపకల్పము లన్నిటిలో నరేబియా పెద్దది. ఇది యెత్తగు పీఠభూమి. దీనికిఁ దూరుపునఁ బారసీక సింధుశాఖ, దక్షిణమున అరేబియా సముద్రము, పశ్చిమమున ఎఱ్ఱసముద్రము, ఉత్తరమున ఆసియామైనరు నున్నవి.

ఇదియొక నిస్సారమగు దేశము. దీనియందధికభాగమిసుక యెడారి. ఇచ్చట నుష్ణము బహుతీక్ష్ణముగా నుండును. ఈ దేశముయొక్క నైఋతి దిశయందొక పీఠభూమి కలదు. దానిపేరు ఈమాన్. అది సముద్రమునకంటె ఇంచుమించు 2000 అడుగులెత్తుగా నుండును. అందుచేనచ్చట మానవ నివాసానుకూలములగు శీతోష్ణములు సమముగనుండును.

అరేబియా దేశస్థులు ధైర్యవంతులు; నిపుణమతులు; కాయక్లేశమున కోర్వఁగలబలాఢ్యులు.

అరేబియా దేశమునకు ముఖ్యపట్టణము మక్కా. హిందువులచేఁ గాశీపట్టణమెట్లు పవిత్రస్థలముగ గౌరవింపఁబడుచున్నదో, అట్లే యీమక్కాపట్టణము మహమ్మదీయులచేఁ బవి-

తీర్థస్థలముగ గౌరవింపఁబడుచున్నది. హిందువులు కాశీ యాత్ర చేయునట్లు మహమ్మదీయులు మక్కా యాత్రచేయుదురు. అరేబియా, ఆఫ్రికా, ఆసియా మున్నగు దేశములలో నున్న మహమ్మదీయు లందఱికిని గురువును, న్యాయమూర్తియుఁ, పరిపాలనా దురంధరుఁడును నగు మహనీయుని జననముచేఁ పవిత్రితంగాంచిన పుణ్యభూమి యిది. అమ్మహనీయుని పవిత్రమగునామము "మొహమ్మద్". ఆయన క్రీ. శ. ౫౭౦ సంవత్సరము ఆగస్టు ౨౦వ తారీఖు సోమవారమున జననమొంది, ౬౩౨వ. సంవత్సరము జూన్ ౮వ తేదీ సోమవారమున మృతినొందెను. అయనను గని జన్మసాఫల్యముఁ గాంచిన పుణ్యాత్మురాలు అమీనా. ఆయన తండ్రిపేరుఅబ్దుల్లా. పూర్వము బుద్ధునిఁగని మాయాదేవియు శుద్ధోదనుఁడునుజన్మసాఫల్యముం బొందిరి; మేరీయను కన్నియ, క్రీస్తునిఁగని, పుణ్యవంతురాలయి తరించినది. ఈరీతిగనేమొహమ్మద్ వారినిబుత్రునిగాఁబడసి, అమీనా అబ్దుల్లా లిరువురును ధన్యులైరి. తరించుటకుఁ దగిన మార్గములనుఁ బ్రజలకుఁ జూపుటకొఱకు పరాత్పరుఁడు దేశకాల పాత్రానుసారముగ ప్రవక్తలనవతరింపఁ జేయును. ఇందుకుఁ బైనుదాహరింపఁబడిన మహాత్ములే తార్కాణము. ఈఁ మువ్వురును ఒకేమహదాశయమునకై ఒకే గమ్యస్థానమునకు విశ్వమానవ ప్రపంచమును జేర్చుటకై యుదయించినారు. భగవదిచ్ఛచేతనే మతకర్తలందఱు నుదయించిరి. కాని లోకులను దరింపఁ జేయుటకిన్ని మతములగత్యమా! యను ప్రశ్న ఈసందర్భమునఁ దట్టుచున్నది. పరికించిచూడ లోకమునందెన్ని మతము లున్నవో యవియన్నియుఁ బ్రజలు తరించుటకొఱకనుకూలమనియే తోఁచుచున్నది. ఏలయన, లోకమంతటియందొకే మతమున్నతో నామతమును నానావిధములగు శీతోష్ణములను ఆచారములను, గలదేశములందు నివసించు ప్రజలందఱు నవలంబించుట కష్టముగా నుండును.

"లోకోభిన్నరుచిః" యను నార్యోక్తి యందఱకు దెలిసిన విషయము. పరాత్పరుఁడు దయామయుఁడు. కాఁబట్టి మానవు లజ్ఞానసంకలితులై నశింపకుండఁ దన్ను బొందుటకై తానీయవతారములం దాల్చి యీవివిధములగు మతములను స్థాపించెను. స్థూలదృష్టికి నీమతములలో నొకటి రెండవదానికి విరుద్ధముగ నున్నట్లు కానిపించును. కాని యిట్లుకాదు. ఈమతములన్నియు దేవుఁ డొక్కఁడేయని చెప్పుచున్నవి. ఆతనినిఁ బొందుటకు నీమతములు చూపు మార్గములలో భేదములుండ వచ్చును. ఇంతమాత్రమున సకల ప్రపంచమునకు లక్ష్యమగు నాధారభూతమగు పరమాత్మనుగూర్చియీయామతములు భేదభావమును గలిగియున్నవనుకొనుట పాడికాదు. అన్నిమతములకు గమ్యస్థానమొక్కటే. కాఁబట్టి యీకాలమున, గూడఁబరమత సహనములేని వారెవ్వరైన నున్నచో వారుకూడఁ బరమత సహనమును నలవడఁ జేసికొనెద

రుగాక

ఇఁక మనము చరిత్రాంశమునకు వచ్చెదము. మొహమ్మద్ వారు సామాన్యుని కంటె పొడవుగనుండును; ఆపొడవునకుఁ దగినట్లు లావుగా, బలముగా నుండును. ఆయన శిరము పెద్దది; ఫాలము బహువిశాలముగ నుండును; ఆశిరము నలంకరించు కురులు నల్లనై, దీర్ఘములై, వలయములై, కంఠమున కిరుపార్శ్వముల వ్రేలాడుచుండును; నాసిక కొంచెము ఎత్తుగ, పొడవుగా, సూదిగానుండి యామోమున కమర్చినటు సొగసుగనుండును; దంతములుమాత్రము చాలయెడయెడముగ నుండును. వారిగడ్డము బహుదట్టముగనుండును. అది యాయన ధైర్య స్థైర్యములను జాటుచుండును. నేత్రములాకర్ణాంతములై, నల్లనై, సోగలై సొగసుగ నుండును; ఆనేత్రములపైనున్న కనుబొమలు రెండును రెండు విండ్లవలె వంగి లలాట మధ్యమునఁ గలిసి యుండును. ఇదివఱకు మొహమ్మద్ వారిని జూడనివారాయనను జూచినచో నాయనయెడల వారికి నమ్మకమును, భక్తియుఁ గుదురును. ఆగ్రహమంకురించినచో మొహమ్మద్ ప్రవక్తయొక్క చూపు ఈశ్వరునిఫాలనేత్ర దృష్టివంటిది; శత్రు ప్రలకు మృత్యువువంటిది. సాధారణముగ నాయనదృష్టి యేదిమోమొక గొప్పసమస్యగూర్చి యోచించుచున్నవాని చూపువలె

నుండును. ఆయన [illegible] నడచు [illegible] నడక కొండపైనుండి దిగువచ్చువానివలె బహుత్వరితముగ నుండును. ఆయనతో సమముగ నడచుట కష్టము. నడచునప్పుడు వెనుకకు దిరిగిచూచు నాచారము లేదు. ఒకానొకప్పుడు, శరీరము మీఁద [illegible] నున్న [illegible] లినను ఆయన పాటించడు. అందుచే నాయనకు వెనుకనున్న [illegible] జనసమాజమునకంటబడకుండ నిచ్చవచ్చినట్లు [illegible] నవ్వుకొనుచుండెడివారు.

మొహమ్మద్ వారు బహునెమ్మదిగా, [illegible]ముగా మాట్లాడుచుండెడివారు. ఆయన వాక్యములు [illegible]వి స్పష్టముగానుండును. అవియెంత చిన్నవిగానుండునో, అంత [illegible]నగర్భితములై యుండును. ఆయన మాటలు హాస్యరసభూయిష్ఠములై యుండును. అప్పుడప్పుడవి కఠినముగనుండును. ఆయన హాస్యరసమును బ్రయోగించినప్పుడాయన నవ్వునకు మేరలేదు కడుపును జేతఁబట్టుకుని నవ్వును* ఆయన రిపుకుంజరకంఠీరవుఁడు. నిగర్వము, దయ, శాంతము, స్వార్థత్యాగము, ఔదార్యము— ఇవి యాయన సుగుణములలోఁ గొన్ని. తనస్వా[illegible]

* When laughing immoderately he showed his teeth and gums and was at times so convulsed that he held his sides. Page 26 Muir's life of Muhamad.

ఉంచినవానికి "లేదని" ఆయన ప్రత్యుత్తరమియ్యలేరు. సాధ్యమగునంత వఱకుఁ దన యాశ్రితుల కాయనః ఉపకారము చేయును. ఇందుకు వీలుపడనియెడల ఆయన మౌనముఁ దాల్చును ఆయనకు నేవిషయము గూర్చి యైన నిష్టములేనిచో తన విముఖతను మాటలకంటె ముఖలక్షణము వలనే హెచ్చుగ దెలియఁజేయును. ఎట్టి బీదవాఁ డాతిథ్యమిచ్చినను ఆయన ఆయాతిథ్యమును గైకొనును.

మొహమ్మదు వారుజన్మమొందిన నాటికి, బూర్వమరేబియా దేశమంతటిని బరిపాలించుటకొక్క ప్రభుత్వము లేదు. అచ్చటి ప్రజలందఱు ననేకజాతులుగ విభజింపఁబడియుండిరి. ఆయా జాతులవారు, వారి, వారి, మతగురువులకడకుఁ బోయి తమ, తమ, వివాదములను బరిష్కరించుకొనుచుండెడివారు. ఆమతగురువులను కాహినులనియందురు. ఈకాహినులు ప్రజల వివాదములను బ్రార్థనాలయములయొద్ద పరిష్కరించుచుండెడివారు ఇట్లుకొంతకాలము జరుగునప్పటికి మొహమ్మద్ వారి ప్రఖ్యాతిగూర్చి తెలిసిప్రజలాయనయొద్దకుబోయి తమవివాదములను బరిష్కరించుకొన నారంభించిరి. ఆయన ప్రతియంశమును నామూలాగ్రముగ విమర్శించి న్యాయమును బ్రజలకుఁ బ్రసాదించుచుండెను. తొందరపడక క్రమముగ నాలోచించియే ఆయన ప్రతికార్యమును జేయును

మొహమ్మద్ వారు మక్కానగరములో, పదునలువదియేట తనమతమును నచ్చటి ప్రజలకు బోధించెను అందుచే నచ్చటివారిలో, గొందఱాయన యెడల ద్వేషపూరితులై, ఆయనను ఆయనశిష్యులను మక్కా నగరమునుండి యావలకుఁ బారఁద్రోలిరి అప్పుడిదివఱకే యన ప్రఖ్యాతి గూర్చి తెలిసియుండిన మదీనా నగర వాస్తవ్యులాయనను, ఆయనశిష్యులను మదీనానగరమునకుఁ గొంపోయి, స్వాగతమునిచ్చిరి; అద్వితీయమగు గౌరవమును జూపిరి; రాజకీయ విషయములలోఁ గూడ నాయనకు నధ్యక్షతనిచ్చి యాయన తీర్మానములను శిరసావహించిరి; ఆయన నాయకత్వముక్రింద మక్కానగరవాస్తవ్యుల తోడను జుట్టుప్రక్కలనున్న నితరజాతుల వారితోడను బోరాడి చాలవఱకు జయమునుబడసిరి. అందుచే మొహమ్మద్ వారు మహమ్మదీయులకొక మతగురువేకాక, రాజకీయవిషయములలో నాయకుఁడుకూడనయ్యెను కాని తాను జెప్పిన విషయమునే మన్నించి తీరవలెనని యాయనయెవరినైనను బలవంతపెట్టలేదు. ప్రజలకాయనయెడల గుఱి కుదురుటకిది యొకకారణమై యుండును. ఏమంచివిషయమైనను బ్రజల యభిప్రాయమునకు విడిచినచో నదిహెచ్చుగ, త్వరితముగ వ్యాపించును. గాంధీజీ సహాయనిరాకరణోద్యమమే తార్కాణము. మహాత్మా గాంధీ యీయుద్యమమును నెలకొల్పి ప్రజాభిప్రాయమునకు

పిడివారు కొనియాడు ఋక్కమమును నవలంబించి తీరవలసిన దని యొత్తించెవరి నైనను బలవంత పెట్టుటలేదు. ఎవరికి వారు తమకిష్టమైన వలసినదని యూరీడి యుపమముయు నెల కొల్పెను. తరువాత నది యాసేతు హిమాచలపర్యంతము గల ప్రజాస్వామ్యములం బ్రవేశించి అందు బానిస తనమును బొత్తుగా ద్రోలి వారిని స్వతంత్ర, స్వదేశ, స్వరాజ్యా భిమానులుగ జేసెను. బలవంత మేమాత్ర ముండినను, నీ యొక్క మతముంత త్వరితముగ నింత విశాలమగు భరతఖండ మున వ్యాపించి యుండదు. మనమిప్పుడు మహాత్ముని యాజ్ఞను శిరసావహించుచున్నట్టి యరేబియనులును మొహమ్మదు వారి యాజ్ఞలను శిరసావహించుచుండెడివారు. మొహమ్మద్ నబీ * అరేబియాలో జరుగుచుండిన దౌర్జన్యమును నణంగ ద్రొక్కి ప్రజలక్షేమముకొఱకు చట్టముల నేర్పఱచెను. ప్రజలకు న్యాయము దొఱకు నవకాశమును గలుగ జేసెను. ప్రజల సొత్తును, వసతులను గాపాడుటకును నైవాహిక విషయములందు స్త్రీల స్థితిని బాగుపఱచుటకును ఆయన శ్రద్ధవహించెను. సోదరమానవుని ప్రాణమును దీసిన వానిని జంపునాచారమును నిషేధించెను. కాని యాయధికారమును బ్రజలచే తులలోనుండి తీసి తనచేతియందుంచుకొనెను.

* నబీ=ప్రవక్త

మొదటి ప్రకరణము.

మొహమ్మద్ వారి జననమునకుఁ బూర్వము అరేబియా దేశ మందు విగ్రహారాధన హెచ్చుగనుండెను. అప్పటి యరేబి యనులు రూపురేఖలులేని వట్టి శిలలకు* ప్రదక్షిణలు చేసి వానిని నారాధించుచుండెడివారు. సూర్యచంద్రులను నక్ష త్రములను నారాధించుచుండెడివారు. వారి దేవతలలో నల్లా పెద్ద. ఆతని పేరుఁ జెప్పియే, ప్రమాణములు చేయఁబడుచుండె ను. ఆతని పేరుఁ జెప్పియే, సంగ్రామ సమయములందు సంధులు చేయఁబడుచుండెను. శత్రువెవ్వఁడేని యమానుషముగఁ బ్రవ ర్తించెనేని అల్లా నామమును జెప్పియే యాశత్రువు వారింపఁ బడుచుండెను. కాని మొహమ్మద్ వారికి విగ్రహారాధన మనిన నిష్టములేదు. ఇస్లాముమతమునకును విగ్రహారాధనకును బద్ధవిరోధము. మొహమ్మద్ వారియొక్క మతపరిష్కారము వి గ్రహముల నారాధించుట యనావశ్యకము. ప్రార్థనలను విన లేని, వినినను బ్రత్యుత్తరమీయలేని శిలల నారాధించుట వ లన నేమిలాభము? ఈయభిప్రాయముచే నాయన విగ్రహారా ధనమును తీవ్రముగ ఖండించెను. ఒకానొక సమయమున ఆ

* అవి శివలింగములనుఁ బోలియుండవచ్చును.

తాయఫ్ అను పట్టణ కాపురస్థు లరబ్బులు పెట్టెను బాధల కోర్వఁజాలక మొహమ్మద్ వారికి తమ సందేశమును తెలుపుచు ప్రతినిధులఁ బంపి నివేదించిరి. వారికి ఆయన యాతిథ్యమునిచ్చి తన మతమును బోధించెను. వారు మొహమ్మద్ వారియొక్క మతమును స్వీకరించి యిదివఱకు తాము పూజించుచుండిన అల్లాత్ అను విగ్రహమును బగులఁగొట్ట సమ్మతించిరి. కాని యతాయిఫ్ పట్టణ కాపురస్థులందుకు సమ్మతింపలేదు. ఇట్లు కొంతకాలము బిట్టిబిగిసి చివరకు వారు రెండేండ్లవఱకు—ఒక యేఁడాదివఱకు—ఆఱు మాసముల వఱకునైనను నావిగ్రహమును గొల్చుకొనుట కనుజ్ఞనిమ్మని మొహమ్మద్ వారిని బతిమాలుకొనిరి. కాని యా విషయమందును సమ్మతింపలేదు. అందుచే నతాయిఫ్ పట్టణకాపురస్థు లల్లాత్ అను విగ్రహమును నిర్మూలము చేయుట కొప్పుకొనిరి. అప్పుడు మొహమ్మద్ వారుఅబుసూఫియన్, అల్ మొగీరాయను నిద్దఱు మనుష్యులను బంపి యావిగ్రహమును నిర్మూలము చేయించి అతాయిఫ్ పట్టణ కాపురస్థులను నరబ్బుల బాధనుండి తొలఁగించుటకుఁ దగిన యేర్పాటులఁ జేయించెను.

మొహమ్మద్ వారు స్థాపించిన మతముపేరు ఇస్లాము.*

* "......Islam, that is surrunder of soul to God."
Life of Mohammud by Sir W. M. Muir Page 79.

ఇస్లామనఁగా దేవునికి నాత్మను సమర్పించుట యని యర్థము. ఈ యిస్లాము మతావలంబులు దేవుఁడొక్కఁడే యనియు; ఉత్థాన దినమున నొక గొప్పవిచారణ జరుగుననియు నమ్మవలయును. ప్రతి మహమ్మదీయుఁడును తన జీవితమును దుర్మార్గములందుగాక సన్మార్గములందు వెళ్లఁబుచ్చవలయును. ఎందుకును గర్వపడఁ గూడదు. ఇస్లాము మతస్థులు పకాలమున—అనఁగా సూర్యోదయమున, మధ్యాహ్నమున, అపరాహ్ణమున, సాయంకాలమున, రాత్రివేళ— అల్లాను బ్రార్థింపవలయును. ప్రతి మహమ్మదీయుఁడును అల్లాపేరునఁ గొంత ధనమును దానము సేయవలయును. ఈమహమ్మదీయమతమును మొట్టమొదట స్వీకరించినది మొహమ్మదు వారి భార్యయగు ఖతీజా దేవి

మొహమ్మద్వారి జీవిత చారిత్రముఁగూర్చి యనేకయంశము లున్నవి. కాని యీయంశము లన్నియు నీచిన్న పొత్తమున వ్రాయుట దుర్లభమగుటచే వానిఁగూర్చి యిట్లు సంక్షేపముగ వ్రాయుటయైనది. మొహమ్మద్ వారి కాలమునాఁటినుండియు నరేబియా దేశముయొక్క రాజకీయ, మతవిషయముల నొక్క మనుష్యుఁడే చూచుచుండెను. ఈయాచారమునకుఁ గారకులు మొహమ్మద్ వారు. ఆయనకు

బరిపాలనాశక్తి సహజముగఁ గలదు. ఇంతియకాక యీయన అవతారమూర్తి. ఆయన చెప్పిన వాక్యములే ఇస్లాము మతమునకుఁ బ్రధానమగు ధర్మశాస్త్రము. అది ఖురానునకు వ్యతిరేకముగ లేదు. హిందువులకు వేదమెంత పవిత్రమైనదో మహమ్మదీయులకు ఖురాన్ అంత పవిత్రమైనది.



—:రెండవ ప్రకరణము:—

ఖలీఫా.*

మోహమ్మద్ గారు చనిపోయిన పిమ్మట వారియొక్క రాజకీయ మతాధికారములను స్వీకరించి దేశమును బరిపాలించు వారలను ఖలీఫాలని యందురు. ఈ పదవిని స్వీకరింపఁ గోరువాని ప్రవర్తనము నిష్కళంకముగ నుండవలయును. అతఁడు పరిపాలనకుఁ గావలసినట్టి సూక్ష్మ బుద్ధిని, సామ్రాజ్యమును గాపాడుటకుఁ గావలసిన ధైర్య స్థైర్యములను గలిగి యుండవలయును; సంపూర్ణ జ్ఞానము గలవాఁడై యుండవలయును. ఆరోగ్యవంతుఁడై సకలావయవసంపూర్ణుఁడై యుండవలెను. ఈసుగుణములుగల వాఁడు ధనవంతుఁడైనను నిర్ధనుఁడైనను ఖలీఫాగా నుండదగును. కాని యాతఁడు ప్రజలచే నెన్నుకొనఁ బడవలయును. ఈప్రజలుకూడఁ దామెన్నుకొను ఖలీఫావలెనే, సచ్చరిత్రులై, నిష్కళంక ప్రవర్తనాలంకృతులై, రాజకార్యధురంధరులై కుశాగ్రబుద్ధులై, విద్యా సామర్థ్య సమన్వితులై, యుండవలయును. ఈ సద్గుణములుగల సత్పురుషులు ధనవంతులైనను, కాకపోయినను ఖలీఫాను నెంచుకొన వచ్చును. ఖలీఫాను నెంచుకొనుటకు ధనముండ నక్కఱలేదు. స్త్రీ మాత్రము ఖలీఫా గానుండఁ దగదు.

* ఖలీఫా యనఁగా ప్రతినిధి

ఖలీఫా ఖురాన్ గ్రంథమునకు సమ్మతముగ రాజకీయ మత, సాంఘిక విషయములఁ గూర్చి మార్పులఁ జేయవచ్చును. అబూబకర్, ఓమర్, ఉస్మాన్, అలీ యను మొదటి నలుగురు ఖలీఫాలును శాసనములఁ జేయుటకుఁ దగిన యధికారముఁ గలిగియుండిరి. ఈఖలీఫాల శాసనములను వీరి పిమ్మట వచ్చిన ఖలీఫాల శాసనములను మహమ్మదీయుఁడను వాఁడే దేశమునందున్నను నేరాజుయొక్క పరిపాలనక్రిఁ లోఁబడియున్నను శిరసావహింప వలయును. మహమ్మదీయమతమునందు రాజకీయ విషయములును మతసంబంధమగు విషయములును నొకదానితో నొకటి సంబంధముఁ గలిగియుండును. కాఁబట్టి మహమ్మదీయ మతాగ్రేసరుఁడగు ఖలీఫాయొక్క యాజ్ఞనుఁ బ్రతిమహమ్మదీయుఁడును శిరసావహింపకతీరదు. మహమ్మదీయ చక్రవర్తులు ఖలీఫాయొక్క యధికారమును నంగీకరించిరి. పేరునకు ఖలీఫాయని పిలువఁబడుచుండిన బాకిబిల్లాయను నాతని యొద్దనుండి యొక యంగీని *"అమీనుద్—దౌలా" యను బిరుదును దెచ్చిన యొకానొక రాయబారి వచ్చినంతమాత్రమున మహమూద్ గజ్నీ యంతవాఁడొక మైలుదూరము వఱకు నడచి యాతనికి నెదురుగాఁ బోయి స్వాగతము నొసఁగెను. గజ్నీ యనంతర

Emiund-Doula. Khilafat and England Page 18

ముకూడ నావంశస్థుఁడగు ఖలీఫా వలనఁ దమకు నధికారము కలిగినని తెలియఁ జేయుటకొరకు సూచనగా నాతని ముద్రికను దమ నాణెముల మీఁద ముద్రించుచుండెడివారు. హిందూదేశమున మహమ్మదీయ సామ్రాజ్యమును స్థాపించిన మహమ్మదు బిన్ సామ్ యొక్క నాణెముల మీఁదఁగూడ ఖలీఫాయొక్క ముద్రియుండెను. హుమయూన్ చక్రవర్తి వఱకు హిందూదేశమును బరిపాలించిన మహమ్మదీయ చక్రవర్తులలోఁ జాలమంది యీయాచారమును బాటించిరి. ఇంతియకాక అబ్బాసియా వంశస్థుఁడగు కలీఫాచే నంగీకరింపఁ బడకుండు నెవ్వరును రాజ్యమునేలుటకు నర్హులుకారనియు నట్టివారు రాజ్యమునుండి తొలఁగింపఁ బడుదురనియు వారు శాసించిరి. ఖలీఫా యెడల తమకుఁ గల భక్తిశ్రద్ధలచే మహమ్మద్ బిన్ తొగ్లాకు ఖలీఫాయొక్క ప్రతినిధినని చెప్పుకొనుచుండెడివాఁడు. మహమ్మదీయ చక్రవర్తులు ఖలీఫాయొద్దనుండి, యొక యంగీని బిరుదును బొందుట గొప్ప గౌరవముగ భావించిరి. క్రీస్తు పిమ్మట ౧౫౩౦ వ. సం॥ వఱకు గలమహమ్మదీయ చక్రవర్తుల నాణెములన్నియుఁ ఖలీఫాయొక్క ముద్రను గలిగియుండెను. ఇందుచే మహమ్మదీయ చక్రవర్తులు ఖలీఫాయొక్క యధికారమును నంగీకరించిరనియు, నాతని ప్రతినిధుల మని యనుకొనుచు మిక్కిలి గౌరవముగఁ దలఁచిరనియుఁ

దెలియుచున్నది. కాని, యీయాచారము అక్బర్ చక్రవర్తి కాలమునఁ గొంత లుప్తమయ్యెను. ఏలయన తానే దేవతా సంభూతుఁడనని యతఁడనెను.

ఖలీఫా దైవప్రతినిధియైనను అతనికెంత యధికారమున్నను మహమ్మదీయ చక్రవర్తు లెంతమంది యాతని నామమును తమ నాణెములమీఁద ముద్రించినను ఆయన సామాన్యుని వలెనే శాసన బద్ధుఁడుకాని శాసనముల కతీతుఁడు కాఁడు. మొహమ్మద్ వారే *"నేను మీవంటి మనుష్యుఁడను, నేను తరించుటకూడ దేవుని కరుణనుబట్టి యున్నదనెను." ఈ వాక్యరత్నము మొహమ్మద్ వారి యణఁకువను దెలియఁజేయుచున్నది. ఇది మహాత్ముల సుగుణములలో నొకటి. వాస్తవముగ తన్ను గూర్చి యేమియుఁ బ్రకటించుకొనక, గగనమండలమునఁ దారాగణముతోఁ బాటు నివర్త్యాక్రమం జేయు చంద్రబింబమువలె మానవప్రపంచమున గౌరవప్రదమగు మహోన్నతస్థానమును నలంకరించుచున్న మహాత్ములు తమ్ముఁ గూర్చి యేమియుఁ జెప్పుకొనక సామాన్య మానవులతోఁ బాటు మెలఁగుచుందురు; మహాత్ములెన్నఁడైనను తమ్ముగూర్చి చెప్పుకొనరు—తలంపనైనఁ దలంపరు. వారెల్లప్పుడును, మహాత్మ

* "I am" he says a man like you, like you my forgiveness also depends on the mercy of God." Khilafat & England by Syed Mahmud. Page 40

గాంధివలెనే సామాన్యమానవ సమానులమనియే యెంచుదురు. కాని చంద్రకాంతి మానవ దృక్పథమునఁ జంద్రబింబము వంకకు ద్రిప్పునగిది మహాత్ముల కీర్తిచంద్రికలే లోకము నాకర్షించి తమవైపు త్రిప్పుకొనుచుండును.

మొహమ్మద్ వారి వంటి మహనీయుఁడే సామాన్యమానవ సమానుఁడైనచో యిఁక ఆయన యనుచరులగు ఖలీఫాలగూర్చి వ్రాయనేల! అయినను మహమ్మదీయులు ఖలీఫాను దైవ ప్రతినిధిగఁ జూచుకొనవలయును. అతనియాజ్ఞలు ఖురానునకు విరుద్ధముగా నుండనియెడల మహమ్మదీయులు దేవుని యాజ్ఞలను శిరసావహించునట్లు భయభక్తులతో వానిని శిరసావహింపవలయును. ఖలీఫాయొక్క యాజ్ఞల నతిక్రమించుట దేవునియాజ్ఞల నతిక్రమించుటయే. ఏ మహమ్మదీయుఁడైనను ఖలీఫాపైఁ దిరుగఁబడినచో యాతఁడు ఖ్యామదినమున దేవునిచే క్షమింపబడఁడు.*

మహమ్మదీయుఁడెవఁడైనను మహమ్మదీయునకు విధ్వంసులపక్షమున నిల్చి సోదరమహమ్మదీయునిపైఁ గత్తిగట్టినచో నాతఁడు మహమ్మదీయుఁడని యనిపించుకొనఁడు. మహమ్మదీయమతమునందు నమ్మకముఁ గలవారందఱును సోదరులనియు

* He who rebelled against the authority of the Khalif would not be forgiven on the day of Resurrection Khilafat and England dy Syed Mahmud. Page 45

నందుచే వారంతయును సఖ్యముతో మెలఁగ వలయుననియు ఖురాన్ చెప్పుచున్నది.

ఇప్పటివఱకు ఖలీఫాకును నాతని నెంచుకొను ప్రజలకును నుండవలసిన లక్షణములఁ గూర్చియుఁ బ్రజలకును ఖలీఫాకును గల సంబంధమును గూర్చియు సంగ్రహముగ వ్రాయఁబడినది. ఇఁక ఖలీఫాల చరిత్ర వ్రాయవలసి యున్నది. దానితో నీ ప్రకరణము ముగియును.

ఖలీఫా చరిత్రను నాలుగు దశలుగ విభజింప వచ్చును. అందు మొదటి దశ క్రీస్తుపిమ్మట ౬౩౨ వ. సం. మొదలు ౬౬౧ వ. సం. వఱకు గల ౨౯ సంవత్సరములపరిమితి గలిగియున్నది. ఈకాలము స్వల్పముగనున్నను ముఖ్యమైనది. ఈకాలమున అబూబకర్ ఓమర్ ఉస్మాన్ అలీ యను నలుగురును ఖలీఫాలుగ నుండిరి. వీరికాలమున మహమ్మదీయ మతాచారములు యథాశాస్త్రీయముగ జరుగుచుండెను. అబూబకర్ సకలసౌఖ్య సమన్వితుఁడగు రాజ్యాధిపతియైనను భోగవిముఖుఁడై సామాన్యునివలె దినములను గడపెను. అతఁడు మహాత్మా గాంధిజీ ధరించుచున్న ముదుక బట్టలవంటి బట్టలను ధరించుచుండెను. అతని నిరాడంబర స్వభావమునుఁ జూచి రాజులును ధనవంతులును స్వదేశస్థులును విదేశస్థులును నాశ్చర్యస్వాంతులైరి. కోరినచో నాతనికి నేసుఖము దుర్లభము?

కాని ఫలభరితమగు వృక్షము వంగియుండు పగిది సకలైశ్వర్యసౌఖ్య సమన్వితుఁడయ్యు నాతఁడు నిగర్వియై భోగవిముఖుఁడై యుండెను. ఈ సద్గుణములు ప్రశంసనీయములు.

రెండవదశ క్రీ. శ. ౬౬౧—౧౨౫౮ వఱకుగల ౫౯౭ సం॥ పరిమితిఁ గలిగియున్నది. ఈకాలమున ఖలీఫా పదవి వంశ పరంపరానుభవములోనికి మాఱెను. మొట్టమొదట మావియా యను ఖలీఫా తనకుమారుఁడగు "ఎజీదు"ను ఖలీఫాగా నియమించెను. ఈతఁడు క్రూరుఁడు మొహమ్మద్ వారిదౌహిత్రులగు ఇమాం హసేన్ ఇమాం హుసేన్ అనువారలలో మొదటివానికి విషముఁ బెట్టిచంపించెను. రెండవ వానియొద్ద నుపదేశమయ్యెదనని కూఫాయను ప్రదేశమునకు రప్పించి యచ్చట వానినిజంపింపఁ జేసెను. వీరి యుత్తర క్రియల నిమిత్తమే మొహర్రము—మహమ్మదీయమత సంస్థాపితమైనది కాకపోయినను—ఆచరణములోనికి వచ్చినది. మొహర్రము పండుగ కాదు; శ్రాద్ధము. ఇట్టి ఘోరములే ఖలీఫా పదవి పారంపర్యముగా వచ్చుటచేఁ గలిగినట్లు చరిత్రవలనఁ బ్రబోధమగుచున్నది.

మఱియు నీరీతిగ వంశ పరంపరగ ఖలీఫాలుగా నుండినవారు మహమ్మదీయుల నందఱిని సమానముగ నాదరింపలేదు. ఇతర దేశనివాసులగు మహమ్మదీయులను వారు ఖురానునకు విరుద్ధముగ భేదబుద్ధితోఁ జూచుచుండెడివారు.

కాని వారికాలమున దేశమున్నత దశయందుండెను. కళలు వృద్ధిబొందెను. ప్రజలు స్వతంత్రులుగ నుండిరి.

మూడవదశ క్రీ. శ. ౧౨౬౧—౧౫౧౭ వ. సం వఱకుగల ౨౫౬ సంవత్సరములు పరిమితి గలిగియున్నది. ఈదశయం దీజిప్టు దేశస్థులగు మామ్లుక్ సుల్తానులును నితర రాజులును ఖలీఫాలుగా నుండిరి ఇట్లుండగ కొంతకాలమునకు బాబరు వంశపువారు సుల్తాను బిరుదును బొందగోరిరి. అప్పుడు సిరియా దేశమందు నివసించుచుండిన అబ్బాసియా వంశస్థుడగు అహమద్ తాహర్ అనువానిని కెయిరో పట్టణమునకు రప్పించి యాతని వారసత్వమగు ఖలీఫా పదవియొసగి కప్పించి యాతని వలన సుల్తాను బిరుదును వారు పొందిరి. అటుపిమ్మట క్రీ. శ. [౧౨౬౨ సం.] అహమద్ తాహర్ మంగోలియా జాతి వారితో బోరాడుచు మృతినొందెను. అందుచే బాబర్ వంశస్థులు అబ్బాసియా వంశస్థులతో మఱియొకనిని ఖలీఫాగా నుంచి యాతనికి లోబడి యుండిరి.

నాల్గవ దశయందు తురుష్క దేశస్థులు ఖలీఫాలైరి. వారిలో మొదటివాడు సలీమ్. అతడు రోమను సామ్రాజ్యమును పడగొట్టిన మహమ్మద్ యొక్క మనుమడు. అతడు అబ్బాసియా వంశస్థులలో కడపటివాడగు ముతవక్కల్ యనునాతని యొద్దనుండి ఖలీఫా పదవిని బొందెను

౧౫౧౭ వ. సంవత్సరమున మామ్లుక్ సుల్తానులను జయించి యీజిప్టు దేశమును లాగికొనెను. సలీమ్ ఖలీఫా యైనప్పటి కాలవు న్యాయవేత్తలాతడు ఖలీఫా పదవికి దగునా? తగడా? యని చాలకాలము వఱకు వితర్కించిరి. కాని కడపటనాతని వారసత్వమును స్థిరపరచి యాతని సంతతి వారినే ఖలీఫాలుగా నంగీకరించిరి. అప్పటినుండి నేటివఱకు టర్కీ సుల్తానులే ఇస్లాము మతము యొక్క ఖలీఫా యగునా? కాడా? యని యెవరును తర్కించుటలేదు.

—:మూడవ ప్రకరణము:—

—:ఖిలాఫత్ వృత్తాంతము:—

క్రీ. శ. ౧౯౧౪ వ. సంవత్సర ప్రాంతమునఁ బ్రారంభమైన యూరోపామహాసంగ్రామములో నాంగ్లేయులకు హిందూదేశమునందున్న మహమ్మదీయుల సహాయము కావలసి వచ్చెను. కాని యూమహాసంగ్రామములో మహమ్మదీయ మత పితాని పతి (అమీరుల్ మోమినీన్) యగుఖలీఫా ఇంగ్లీషువారికిఁ బ్రతిపక్షుఁడై యుండెను.

ఇందుచే హైందవమహమ్మదీయులతమకుసహాయముఁ జేయకేమోయనితలఁచి యాంగ్లేయులు వారికిఁగొన్ని వాగ్దానములఁ జేసిరి. (1) తమవలనఁగాని తమ మిత్రమండలివారివలనఁగాని హిందూదేశము నందున్న మహమ్మదీయుల మతాచారములకును మహమ్మదీయ పవిత్రస్థలములకును నెట్టిభంగమును గలుగదనియు జర్మనీ వారిచేఁ బ్రోత్సహింపఁబడి రణరంగమున్న కుఱికిన తురుష్కమంత్రిలమీఁదికి దాడివెడలుచున్నాము కాని మహమ్మదీయుమతగురువగు ఖలీఫా మీఁదికిఁ గాదనియు పై వాగ్దానములను గార్యరూపములోఁ బెట్టుటకు మిత్రమండలి స్థానములఁగూడ బ్రిటిష్‌ప్రభుత్వమువారు బాధ్యత వహించుచున్నారనియు హిందూదేశ ప్రభుత్వమువారు ౧౯౧౪ వ. సం. నవంబరు నెలలోఁ బ్రకటించిరి.

(2) మెసపుటోమియా అరేబియా దేశములందున మహమ్మదీయ పుణ్యక్షేత్రములకు భంగము కలుగనియ్యమని మిత్రమండలివారును అపవిత్రస్థలముల నెవ్వరేని ముట్టడించినచో నాయాస్థలములను స్వయముగఁ గాపాడుదుమని బ్రిటిష్ వారునుఁ గంకణముఁ గట్టుకొనిరని ౧౯౧౫ వ. సం జనవరి ౧౭ వ తారీఖున సామ్రాజ్యశాసన సభలో హార్డింజి ప్రభువు నుడివెను. (3) ఆసియామైనరులో ధనవంతమునై చాలవఱకు తురుష్కులచే నాక్రమింపఁబడియున్న భూభాగములను గాని థ్రేసు దేశమును గాని టర్కీదేశము యొక్క రాజధానిఁ గాని యాక్రమించుటకుఁ దాము యుద్ధముఁ జేయుటలేదని ఆంగ్లసామ్రాజ్య ప్రధాన మంత్రియైన లాయిడ్‌జార్జిగారు ౧౯౧౮ వ. సం. జనవరి ౫ వ తారీఖున నిర్వచించిరి.

ఇట్టి వాగ్దానముల జూచి మహమ్మదీయులు సింహకిశోరములవలె రణరంగమున కుఱికిరి. జయమును బడసిరి అంతట భూభాగాంతరాళములంటు నట్లుఖిల బ్రిటిష్ సామ్రాజ్యమున జయభేరులు మారుమ్రోగెను. కాని బ్రిటిష్ వారు మహమ్మదీయుల కిచ్చిన వాగ్దానములు వమ్మాయెను. (4)మహమ్మదీయ పుణ్యభూములగు మక్కా మదీనాలున్న హెడ్జిజ్ అను పరగ

1 2. 3- The Khilafat and England by Syed Ahmed Ph. D (Muster) Pages 11 & 12.

కాని స్వాతంత్ర్య మీయబడిన గ్రీసు దేశముయొక్క కూర్పు భాగము గ్రీకుల యధీనము చేయఁబడెను. ఇంతియే కాక ఖలీఫాపైఁ గొన్ని షరతులు విధింపఁబడెను ౨౦౦ కంటె హెచ్చుమంది సంవారివంతములు గాని ౫౦౦౦౦ కంటె హెచ్చుమంది సైనికులను గాని ఖలీఫా కలిగియుండఁ గూడదు. ఇట్టి నిర్బంధములే యాతని నావికాదిసమ్మునపైఁ గూడ విధింపఁబడెను ఈవిధమగు షరతులచే ఖురాన్ ఆదేశ ప్రకారము మహమ్మదీయ ప్రపంచము నంతటిని నేకఛత్రముగఁ బరిపాలింపవలసిన ఖలీఫా స్వాతంత్ర్య విరహితుఁడాయెను.

ఖలీఫాపై విధింపఁబడిన షరతులఁజూచి మహమ్మదీయులు శోకయుక్తులై తమ పవిత్రస్థలమున్న దేశమంతయు అనఁగా జజీరతుల్ అరబ్ — ఖలీఫా యధీనము నందుండునట్లు చేయవలసినదని సభలను జరిపి తీర్మానములఁ బ్రతిపాదించి ప్రభుత్వము వారికి నివేదించిరి. ఇంతియేకాక యీ ఖిలాఫత్ విషయముఁ గూర్చి విన్నవించుకొనుటకు జనాబ్ హకీం అజమల్ ఖాన్ మౌలానా షౌకతలీ మౌలానా మహమ్మదలీ మొదలగువారు ౧౯౨౦ సం॥ జనవరి ౧౯ వ తారీఖున రాజప్రతినిధి (చెల్మ్స్‌ఫర్డు ప్రభువు) గారి దగ్గఱకు వెళ్లిరి. (5) ఆరాజప్రతినిధి యుద్ధము కేవల మాంగ్లేయులకును టర్కీవారికిని మాత్రమే జరుగలేదనియు అందితర దేశములవారు కూడఁ బాల్గొనిరనియు టర్కీదేశము శత్రుపక్షమున నుండుటచే సంగ్రామమును అందువలనఁ గలిగిన యిక్కట్లును హెచ్చెననియు పేరిసు నగరములో మిత్రమండలివారు టర్కీదేశముఁ గూర్చి యాలోచించుచున్నారనియు ఆయాలోచనలో వెల్వడు పర్యవసానము మిత్రమండలివారి యందఱి యధీనమేకాని ఒక్క యాంగ్లేయుల యధీనమునందు లేదనియుఁ దాము శక్తివంచన లేకుండ నీమహమ్మదీయ నాయకుల యుద్యమమునకుఁ దోడ్పడుదుమనియుఁ జెప్పిరి. పిమ్మట ౧౯౨౦ వ సంవత్సరము మార్చి రెండవ తారీఖున జనాబ్ మౌలానా మహమ్మదలీ సయ్యద్ హుసేన్ మౌలానా సయ్యద్ సులేమాన్ మొదలగు వారీ సందర్భమున హిందూదేశ ప్రభుత్వ కార్యదర్శి యగు మాంటేగుగారి దర్శనము చేయఁబోయిరి. కాని యస్వతనికి దేహమునం దస్వస్థతగ నుండుటచే మహమ్మదీయ

4. Indian Review. May 1920 Page 327

(5) The war was not a war between Turkey and Britain only, but other great powers were also involved. The decision of Turkey to throw in her lot with the central Powers undoubtedly prolonged the war and increased the grievous miseries caused thereby. Judgment is now being pronounced at Paris by a tribunal of all the Allied Powers and not by Great Britain alone. The future of Turkey is not being decided by His Majesty's Government but by the representatives of all the powers......."I will do all I can to assist you in your mission,......" Indian Annual Register 1921. Pages 155, 158

...యకులకాతని దర్శనమైనది కాదు. అతనికి బదులుగ ఫిషర్ ప్రభువు వారి రాయబారమును వినెను కాని యందువలన ఫలమేమియును గలుగలేదు. (6) ప్రభుత్వమువారికి యుద్ధమునందు జాలవఱకు సహాయము చేసినారు హైందవ సిపాయిలనియు వారిలో నెక్కువగా దమకు దోడ్పడిన వారు మహమ్మదీయులనియు వారియెడల వహింప వలసిన బాధ్యత ప్రభుత్వమువారి ...యం దున్నదనియు నాతడు లియ్యాని మాటలను ముద్రించి చెప్పెను. ఇంతియకాని ఖిలాఫత్ వృత్తాంతమును గూర్చి ఫిషర్ ప్రభువు ...ను స్పష్టముగ జెప్పలేదు. అటుపిమ్మట లాయిడ్ జార్జిగారిని మహమ్మదీయ నాయకులు ౧౯౨౧ వ సం॥ మార్చి ౧౭ వ తారీఖున జూచిరి. (7) అంతట నాప్రధాని టర్కీ మహమ్మదీయ దేశమైయున్న కారణమున దానికి శిక్షనుగూర్చి కఠినత్వమును వహింపలేదనియు క్రైస్తవ దేశమగు ఆష్ట్రియా దేశమునుగూర్చి యెట్టి పద్ధతు లమలులో బెట్టబడెనో సమముగా నట్టిపద్ధతులే టర్కీదేశమును గూర్చి కూడ నమలులో బెట్టబడెననియు బ్రత్యుత్తరము నిచ్చెను

ఈప్రత్యుత్తరము నిచ్చినప్పుడు ౧౯౨౧ వ సం॥ జనవరి

6. Mr. Fisher's reply. Indian Annual Register 1921 Page 172

...తారీఖున తాము నుడివిన మాటలను లాయిడ్ జార్జిగారు మరచిపోయిరి కాబోలు. ఈరీతిగ మఱికొన్ని యగుపడుచున్నవి.

౧౮౫౮ వ సంవత్సరమున శ్రీ విక్టోరియా మహారాణిగారు హిందూదేశస్థులకు బ్రకటించిన వాగ్దానపత్రమెట్లు పరిణమించినది పాఠకులకు తెలిసిన విషయమే (8) ౧౯౧౭ వ సం. ఆగస్టు ౨౦ వ తారీఖున హిందూదేశప్రభుత్వ కార్యదర్శియగు మాంటేగుగారు బ్రిటిష్ సామ్రాజ్యములో హిందూదేశమునకు సక్రమ పురోభివృద్ధిని గల్గించు బాధ్యతాయుత ప్రభుత్వమును గలుగజేయు నుద్దేశముతో హైందవులకు ప్రతి పరిపాలనా శాఖ యందు హెచ్చుగనుద్యోగములనిచ్చుట క్రమక్రమముగ బాధ్యతాయుత ప్రభుత్వ శాఖలను నభివృద్ధి చేయుటయు తమయాశయమని నుడివిరి

7 Prime Minister's reply. "......We are not treating Turkey severely because she is Muhammadan we are applying exactly the same principles to her as we have applied to Austria, which is a great Christian community."

Indian Annual Rigester. 1921 Page 179

(8) The declaration of August 20th 1917.

(9) "...There is one institution we will not intefere with; there is one institution we will not cripple; there is one institution we will not deprive of its functions or of its privileges, and that is that institution, which built up the British Raj—The BritishCivil service, in India

1922—23 Indian Annual Register Page 208. (XXXV)

కాని (?) ౧౯౨౨ ఆగష్టు ౨ వ తారీఖున లాయిడ్ జార్జిగారు హిందూదేశము నందున్న బ్రిటిష్ సివిల్ ఉద్యోగస్థులకెట్టి కోపమునియు వారి యధికారమునుగాని వారనుభవించుచున్న సదుపాయములను గాని తగ్గింపమనియు ఆ యుద్యోగస్థులే బ్రిటిష్ రాజ్యమును నెలకొల్పిరని యుబ్రశంసించిరి. శాశ్వతముగ బ్రిటిష్ సివిల్ ఉద్యోగస్థులను హిందూదేశమునం దుంచినచో మాంటేగు గారి వాగ్దానమెట్లు సంపూర్ణముగ నాచరణలోనికి వచ్చునట్లగునో తెలియకున్నది.

బ్రిటిష్ వారి వాగ్దానోల్లంఘనమును జూచి మహమ్మదీయులు కోపాయత్త చిత్తులైరి. వారు సహజముగ శౌర్యవంతులు. మహమ్మదీయులకు మతమే స్వర్గము మోక్షము. [illegible] ఇట్టి మతమునకు భంగము కలిగినప్పుడద్దానిని గాపాడుటకు బ్రాణములను వారు తృణప్రాయముగ నర్పింతురు. ఇట్టి మహానుభావులలో అలీసోదరు లగ్రగణ్యులు. వీరు బహుశౌర్యవంతులు, శాంతవంతులు; గాంధీమహాత్ముని ప్రియశిష్యులు. హిందూదేశమున దిన దిన ప్రవర్ధమానమై హిందూదేశస్థులపాలిటి కల్పవృక్షమైయున్న శాంతికిని హిందువులకు మహమ్మదీయులకు గలిగిన నైకమత్యమునకు గారకులీ యాలీ సోదరులు. రామలక్ష్మణులవలె యున్న యీ సోదరులిద్దరకు బరాత్పరుడాయురారోగ్యైశ్వర్యముల నిచ్చు

గాక. ఖిలాఫత్ విషయమును శాంతముగ బరిష్కరించుటకును హైందవ స్వరాజ్య సంపాదనకును వీరిద్దరును దౌర్జన్యరహిత సహాయనిరాకరణోద్యమమును స్వీకరించిరి — విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల బరిత్యజింపుమనిరి; బ్రిటిష్ వారి న్యాయస్థానములను బ్రిటిషువారి బిరుదులను విదేశ వస్త్రములను పరిత్యజింపుడని ప్రజలకు బోధించిరి; మఱియు కరాచీ తీర్మానమని ప్రసిద్ధిగాంచిన ఫత్వాను బ్రచురించి మహమ్మదీయులు బ్రిటిషువారి సైన్యములలో బనిచేయుట కాని పనిచేయుటకు బ్రోత్సహించుట కాని మతవిరుద్ధమని ముసల్మానులకు బోధించిరి. అంత ప్రభుత్వమువారు వీరిపై నభియోగము దెచ్చిరి. అప్పుడు వీరలిద్దరును తమ మతానుసారముగ నట్లు ప్రబోధము చేసితిమని వాఙ్మూలముల నిచ్చిరి. కాని వానిని పాటింపక యీసోదరులిద్దరను ప్రభుత్వమువారు చెఱలో బెట్టిరి.

హైందవ మహమ్మదీయులు ఖిలాఫత్ విషయము గూర్చి చేయుచున్న యాందోళనమిట్లుండ మిత్రమండలి వారి విషమ షరతులకు టర్కీసుల్తాను బద్ధుడై నప్పటినుండియు నొక మహనీయుడు టర్కీదేశ స్వాతంత్ర్యము కొఱకు ప్రబల ప్రయత్నములు చేయుచుండెను. అతనిపేరు గాజీముస్తఫా కమల్ పాషా. అతడు ౧౮౮౦ వ సంవత్సరమున సలోనికాలో

జన్మించెను. అతఁడంగోరా నగరమునకుఁ బోయి యచ్చట ప్రజాప్రభుత్వమును స్థాపించెను. ఈప్రభుత్వము వారికి మహమ్మదీయులును హిందువులును జాలవఱకు ధనసహాయము చేసిరి. ఈ ప్రభుత్వమువారు గ్రీకులను స్మర్నా నుండి మూటముల్లెతో నావలకుఁ ద్రోలిరి. మహమ్మదీయమత విరుద్ధముగ మిత్రమండలివారి షరతులకు లోఁబడి స్వాతంత్ర్య విరహితుఁడైన ప్రాఁత సుల్తానును పదభ్రష్టునిఁజేసి యాతనికి బదులుగ అబ్దుల్ మజిద్ గారిని ఖలీఫాగా నెన్నుకొనిరి. కాని వారు ఖలీఫా పదవిని బహుకొద్దికాలము మాత్రమనుభవించిరి. స్వాతంత్ర్యమునకై పోరాడిన అంగోరాప్రభుత్వమువారు సంకల్పసిద్ధులైనంతనే మజీద్ గారిని ఖలీఫా పదవినుండి తొలఁగించి తామే రాజకీయ మతాధికారములను స్వీకరించిరి. ఈపని మహమ్మదీయమత విరుద్ధము. మహమ్మదీయ మతముతోఁబాటు ఖలీఫా పుట్టెను. మహమ్మదీయమతముతోఁ బాటు ఖలీఫా చిరస్థాయియై యాచంద్రార్కము భూమిపై నుండవలెను. ఖలీఫా మహమ్మదు వారి స్థానమున నుండవలసినవాఁడు. దైవప్రసిద్ధి. అట్టి ఖలీఫాను అంగోరాప్రభుత్వమువారు నవీన ప్రజాప్రభుత్వవిధానముల ననుసరించి తొలఁగించుట తగదు.

చారిత్రకప్రఖ్యాతిఁగాంచిన ఖలీఫాను దొలఁగించుట

రాజకీయముగ గొప్ప పొరపాటు. మహమ్మదీయుఁ డేదేశము నందున్నను ఏరాజ్యమునందున్నను అనుదినము ఖలీఫాను స్మరించును. కావున నాతఁడు ముసల్మానులందఱకు కేంద్రస్థానము నందు విలసిల్లుచుండును. అట్టి ఖలీఫాను అంగోరా ప్రభుత్వమువారు పాశ్చాత్య సంప్రదాయ బద్ధులై తొలఁగించుటచే సర్వ మహమ్మదీయ సమ్మేళనావకాశమునకు నంతరాయ మాపాదించినది. దైవకృపచే నంగోరా ప్రభుత్వమువారీ పొరపాటును గమనించి యనతికాలములో ఖలీఫా పీఠమును యథావిధిగాఁ బునరుద్ధరింతురుగాక.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

—:.సంపూర్ణము.:—



Printed at Islamia Press. Pithapuram. August 1925.

END OF
TITLE